క్లుప్తంగా

పోషకాహార కిట్ల పంపిణీ



క్షయరోగులకు కిట్లు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు

శృంగవరపుకోట: ప్రధానమంత్రి క్షయమిత్ర పథకంలో భాగంగా 19 మంది క్షయ వ్యాధి గ్రస్థులకు ఎస్.కోటలో ఎంపీపీ సోమేశ్వర రావు, జెడ్పీటీసీ వెంకటలక్ష్మి, ఎస్.కోట సర్పంచ్ డి.సంతోషికు మారి పోషకాహార కిట్లను శనివారం పంపిణీ చేశారు. కొట్టాం పీహెచ్‌సీ వైద్యాధికారి హారిక ఆదేశాల మేరకు ఎస్.కోట టీబీ యూనిట్ సూపర్ వైజర్ బి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వ హించిన కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ టి.శంకరరావు, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

పరిశుభ్రత పాటిద్దాం...



మానవహారంగా బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు

చీపురుపల్లి: పరిసరాల పరిశుభ్రత పాటిద్దాం ... వ్యాధులకు దూరంగా ఉందామని స్థానిక బాలికోన్నత పాఠశాల హెచ్‌ఎం రెహానా బేగమ్ అన్నారు. స్వచ్ఛత పక్వాడా కార్యక్ర మంలో భాగంగా ఆ పాఠశాల విద్యార్థినులు పట్టణంలో శనివారం ర్యాలీ నిర్వహించారు. పాఠశాల నుంచి గాంధీబొమ్మ సెంటర్ మీదుగా మెయిన్‌రోడ్, మూడు రోడ్ల జంక్షన్ వరకు ప్లకార్డులు పట్టుకుని, నినాదాలు చేస్తూ ర్యాలీ చేశారు. మూడు రోడ్ల జంక్షన్‌లో మాన వహారం ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయులు నారాయణరావు, లక్ష్మి పాల్గొన్నారు.

కొబ్బరి మొక్కల పరిశీలన



కొబ్బరి మొక్కలను పరిశీలిస్తున్న ఏపీడీ జనార్దన్, తదితరులు

దత్తిరాజేరు: ఉపాధి హామీ పథకంలో భాగం గా మండలంలోని సరయ్యవలసలో చెరువు గట్లపై నాటిన కొబ్బరి మొక్కలను ఆ పథకం ఏపీడీ జనార్దన్, ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాటిన ప్రతీ మొక్కను సంరక్షించే బాధ్యత ఫీల్డ్ అసిస్టెంట్లదేనని అన్నారు. అనంతరం గ్రామంలో ఇళ్ల నిర్మా ణాలను పరిశీలించారు. ఇళ్ల నిర్మాణ దశ ఆధారంగా ఎప్పటికప్పుడు ప్రభుత్వం బిల్లలు చెల్లిస్తోందని, నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచిం చారు. వారి వెంట ఏపీఓ అప్పలనాయుడు, ఈసీ శ్రీకాంత్ పాల్గొన్నారు.

పక్కాగా ఓటర్ల వివరాల పరిశీలన



ఓటర్ల జాబితాలను పరిశీలిస్తున్న ఈఆర్‌ఓ వెంకటేశ్వరరావు

బొండపల్లి: ఓటర్ల జాబితాలో ఓటర్ల వివరా లను ఇంటింటికీ వెళ్లి పక్కాగా పరిశీలిం చాలని గజపతినగరం నియోజకవర్గ ఈఆర్ ఓ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ డి.వెంకటేశ్వర రావు సూచించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఓటర్ల జాబితాల పరిశీలన అంశంపై వీఆర్‌ఓలతో శనివారం సమీక్ష నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఓటర్ల జాబితా పరిశీలనను ఈనె లాఖారులోగా పూర్తి చేయాలని ఎన్ని కల కమిషన్ ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు. అధికారులు, వీఆర్‌ఓలు, బీఎల్‌ఓలు ఇంటిం టికీ వెళ్లి జాబితాలో ఓటర్ల వివరాలు సరి పోయాయో లేదో క్షుణ్ణంగా పరిశీలించాలని చెప్పారు. తహసీల్దార్ డి.జి.ఎం.ఎస్.ప్రసాద రావు తదితరులు పాల్గొన్నారు.

2,657 ఎకరాల్లో ఈ-క్రాప్ నమోదు పూర్తి



సోమలింగాపురంలో ఈ-క్రాప్ నమోదును పరిశీలిస్తున్న ఏఓ శ్రావణితేజ

మెరకముడిదాం: ఖరీఫ్ సీజన్‌కు సంబంధిం చి మండలంలో 2,657 ఎకరాల్లో ఈ- క్రాప్ నమోదు పూర్తయిందని ఏఓ శ్రావణితేజ తెలి పారు. మండలంలోని ఇప్పలవలస, సోమ లింగాపురం గ్రామాల్లో ఈ-క్రాప్ నమోదును శనివారం ఆమె పరిశీలించారు. ఎంత విస్తీర్ణం లో పంటల వివరాలను ఈ-క్రాప్‌లో నమోదు చేశారని వీఏఏలను అడిగి తెలుసు కున్నారు. ప్రతి పంటనూ ఈ-క్రాప్‌లో నమోదు చేయాలని సూచించారు. మండలం లో వరి 820 ఎకరాలు, 1,837 ఎకరాల్లో మామిడి, జీడిమామిడి, మొక్కజొన్న, కొబ్బరి తదితర పంటలను నమోదు చేశామని ఆమె తెలిపారు.



చీపురుపల్లి రూరల్(గరివిడి): గరివిడిలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న జెడ్పీటీసీ శ్రీనివాసరావు, నాయకులు




గుర్ల: కెల్ల జంక్షన్‌లో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళుల ర్పిస్తున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు, నాయకులు



శృంగవరపుకోట: ఎస్.కోట ప్రభుత్వాస్పత్రిలో రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు, స్వాతిరాణి, నాయుడుబాబు



దత్తిరాజేరు: ఆర్.రామచంద్రాపురంలో వైఎస్సార్ విగ్రహం వద్ద జోహార్ వైఎస్సార్ అని నినాదాలు చేస్తున్న ప్రజాప్రతినిధులు,నాయకులు



మెరకముడిదాం: మెరకముడిదాంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు,నాయకులు

మహానేతకు ఘనంగా నివాళి

మహానేత, దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని గజపతినగరం, చీపురుపల్లి, శృంగవరపుకోట నియోజకవర్గాల్లో వాడవాడలా వైఎస్సార్‌సీపీ నాయకులు శనివారం నిర్వ హించారు. రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మెరకముడిదాం, గుర్ల మండల కేంద్రాల్లో వైఎస్సార్ విగ్రహాలకు జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు నాయకులతో కలిసి పూలమాలలు వేశారు. మెరకముడిదాంలో మహిళలకు చీరలు పంపిణీ చేశారు. వైఎస్సార్ ఆశయాల సాధనకు ఆయన తనయుడు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని జెడ్పీ చైర్మన్ అన్నారు.చీపురుపల్లి మండల పరిషత్ కార్యాలయ ఆవరణలోని వైఎస్సార్ విగ్రహానికి విజ యనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, మండల నాయకులు పూలమాలలు వేశారు. వైఎస్సార్ ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడిగా నిలిచి ఉంటారని ఎంపీ అన్నారు. ఎస్.కోట దేవీ జంక్షన్‌లోని వైఎస్సార్ విగ్రహానికి ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడుబాబు, జీసీసీ చైర్‌పర్సన్ శోభా స్వాతిరాణి పూలమాలలు వేశారు. అనంతరం స్థానిక ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పండ్లు రొట్టెలు, పంపిణీ చేశారు. – సాక్షి నెట్‌వర్క్



శృంగవరపుకోట: ఎస్.కోటలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళుల ర్పిస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, వెలమ కార్పొరేషన్ చైర్మన్ నాయుడుబాబు, జీసీసీ చైర్‌పర్సన్ శోభాస్వాతిరాణి



గంట్యాడ: కొరారుబిల్లి జంక్షన్‌లో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ నరసింహమూర్తి, వైఎస్సార్‌సీపీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు జైహింద్‌కుమార్



బొండపల్లి: బొండపల్లిలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న వైఎస్సార్‌సీపీ రాష్ట్ర నాయకుడు ప్రభాజీ, ఎంపీపీ చలం నాయుడు



లక్కవరపుకోట: చందులూరులో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ శ్రీని వాసరావు, తదితరులు



గజపతినగరం: గజపతినగరంలో వైఎస్సార్ విగ్రహం వద్ద జోహార్ వైఎస్సార్ అంటూ నినాదాలు చేస్తున్న మండల నాయకులు



కొత్తవలస: దేశపాత్రునిపాలెంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు, వెలమ కార్పొరేషన్ చైర్మన్ నాయుడుబాబు



జామి: జామిలో వైఎస్సార్ విగ్రహానికి పూలమా లలు వేస్తున్న ఎంపీపీ అరుణ, నాయకులు



శృంగవరపుకోట: ఎస్.కోటలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ సోమేశ్వరరావు,తదితరులు



వేపాడ: వేపాడలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళు లర్పిస్తున్న ఎంపీపీ సత్యవంతుడు, తదితరులు



చీపురుపల్లి రూరల్(గరివిడి): తోండ్రంగిలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న సర్పంచ్, గ్రామస్తులు



చీపురుపల్లి రూరల్(గరివిడి): అర్తమూరులో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ కుమార్, ఎంపీటీసీ గురునాయుడు



గుర్ల: జమ్ములో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళుల ర్పిస్తున్న సర్పంచ్ నరసింహమూర్తి, గ్రామస్తులు



చీపురుపల్లి: చీపురుపల్లి మండల పరిషత్ కార్యాలయం వద్ద మాట్లాడుతున్న ఎంపీ బెల్లాన చంద్రశేఖర్

నూతన పింఛన్ల పరిశీలన పూర్తి



వేపాడ: వీలుపర్తిలో లబ్ధిదారులతో మాట్లాడుతున్న అధికారులు

చీపురుపల్లి: మండలంలో నూతనంగా మంజూరైన సామాజిక పింఛన్లకు సంబంధించి నిజనిర్ధారణకు క్షేత్రస్థాయి పరిశీలన పూర్త య్యిందని ఎంపీడీఓ కె.రామకృష్ణరాజు శనివారం ఓ ప్రకటనలో తెలి పారు. దరఖాస్తు చేసుకున్న 308 మందికి పింఛన్లు మంజూర య్యాయని, సచివాల యాల స్థాయిలో సిబ్బంది ఇంటింటికీ వెళ్లి పరిశీలన పూర్తిచేశారని పేర్కొన్నారు.308 మందిలో ఇద్దరు లబ్ధిదారులు మృతి చెందారని, మిగిలిన వారంతా అర్హులని తేలిం దని, వీరికి మరో నాలుగైదు రోజుల్లో పింఛన్ డబ్బులు అందనున్నాయని స్పష్టం చేశారు.

110 మందికి మంజూరు

మెరకముడిదాం: మండలంలో 110 మందికి సామాజిక పింఛన్లను ప్రభుత్వం మంజూరు చేసిం దని ఎంపీడీఓ ఎం.రత్నం శనివారం తెలిపారు. వీటికి సంబంధించి తన లాగిన్‌లో పరిశీలన పూర్త య్యిందని పేర్కొన్నారు. 110 మందిలో ఒకరు మృ తి చెందినట్లు గుర్తించామన్నారు. నివేదికను ఉన్నతా ధికారుల ద్వారా ప్రభుత్వానికి పంపిస్తామని తెలి పారు.

వేపాడ మండలంలో..

వేపాడ: మండలంలోని పలు గ్రామాల్లో నూతనంగా మంజూరైన పింఛన్లకు సంబంధించి మండల ప్రత్యేకాధికారి లక్ష్మీనారాయణ శనివారం పరిశీలిం చారు. వీలుపర్తి, వెల్దాం, నీలకంఠరాజపురం తది తర గ్రామాల్లో ఎంపీడీఓ కూర్మనాథ్‌పట్నాయక్‌తో కలిసి పర్య టించారు. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి నిజని ర్ధారణ చేశారు.

గృహ నిర్మాణాలను వేగవంతం చేయండి

వేపాడ: జగనన్న లేఅవుట్లతో పాటు సొంత స్థలాల్లో ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని మండల ప్రత్యేకాధికారి పి.ఎస్.వి.లక్ష్మీనారాయణ లబ్ధిదారు ల సూచించారు. హౌసింగ్ డేలో భాగంగా బా నాది లోని జగనన్న లేఅవుట్, సొంత స్థలాల్లో ఇళ్ల నిర్మా ణాలను శనివారం ఆయన పరిశీలించారు.లబ్ధిదారు లతో ఆయన మాట్లాడుతూ నిర్మాణాలు పూర్తి చే యాలని, ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసు కువస్తే పరిష్కరిస్తామని చెప్పారు.ఎంపీడీఓ కూర్మ నాథ్ పట్నాయక్, సర్పంచ్ కర్రి యశోద, హౌసింగ్ ఏఈ అప్పలనాయుడు, వెలుగు ఏపీఎం శ్రీను, ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ దేవి పాల్గొన్నారు.

త్వరగా పూర్తి చేయాలి

బొండపల్లి: ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయా



బొండపల్లి: ఒంపల్లిలో ఇళ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న అధికారులు

లని లబ్ధిదారులకు ఎంపీడీఓ రాజేంద్రప్రసాద్ సూ చించారు. ఒంపల్లి జగనన్న లేఅవుట్‌లో ఇళ్ల నిర్మా ణాలను శనివారం ఆయన పరిశీలించారు. హౌసింగ్ ఏఈఈ బి.వి.రమణరాజు, ఏపీఓ కృష్ణవేణి, ఈఓపీ ఆర్డీ సుగుణాకరరావు తదితరులు పాల్గొన్నారు.

పెదకాదలో 'ఫ్యామిలీ డాక్టర్'

దత్తిరాజేరు: పెదకాద గ్రామంలో శనివారం 'ఫ్యామి లీ డాక్టర్' కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గ్రామంలోని వెల్‌నెస్‌సెంటర్‌లో దత్తిరాజేరు పీహె చ్‌సీ వైద్యాధికారి సతీష్‌కుమార్ ఓపీ (అవుట్ పేషెం ట్)సేవలందించారు. 72 మందికి వివిధ వైద్య పరీ క్షలు చేసి అవసరమైన వారికి మందులు అందజేశా రు.అనంతరం గృహ సందర్శన చేసి దీర్ఘకాలిక వ్యా ధులతో మంచంపై ఉన్న రోగులకు వైద్యతనిఖీలు చేశారు. పాఠశాలలో విద్యార్థులకు వైద్యపరీక్షలు చే సి, ఆరోగ్య సూత్రాలను వివరించారు.



శృంగవరపుకోట: పాల్‌సుధాకర్‌ను సన్మానిస్తున్న శంకర్‌ఫౌండేషన్ సభ్యులు



గజపతినగరం: అవార్డు అందుకుంటున్న సాయికుమార్

సేవలకు పురస్కారం

శృంగవరపుకోట/ గజపతినగరం: గ్రామీణ ప్రాం తాల్లో ఉచిత కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి సేవలందించిన పలువురికి శంకర్ ఫౌండేషన్ కంటి ఆస్పత్రి వ్యవస్థాపకులు ఆత్మకూరి శంకరరావు జయంతి సందర్భంగా ఆ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విశాఖపట్నంలో శనివారం పురస్కారాలు అందజే శారు. ఎస్.కోట నియోజకవర్గంలో నేత్ర వైద్యశిబి రాలు నిర్వహిస్తూ సేవలందిస్తున్న మదర్ ఇండియా సర్వీస్ సొసైటీ వ్యవస్థాపకుడు యర్రవరపు పాల్‌సు ధాకర్, గజపతినగరం ఏరియా పరిధిలో వైద్యశిబి రాలు నిర్వహిస్తున్న దత్తిరాజేరు మండలం పోరలి గ్రామానికి చెందిన సాయికుమార్‌కు బెస్ట్ సపోర్టర్స్ అవార్డులు దక్కాయి. వీరిని శంకర్‌ఫౌండేషన్ సీఈఓ రాధాకృష్ణ తదితర సిబ్బంది సన్మానించి, అవార్డులు అందజేశారు.

సామూహిక వరలక్ష్మీ వ్రతాలు



వరలక్ష్మీ వ్రతం చేస్తున్న మహిళలు

లక్కవరపుకోట: స్థానిక బీసీ కాలనీలోని బం గారమ్మతల్లి ఆలయంలో శుక్రవారం రాత్రి మహిళ లు సామూహిక వరలక్ష్మీ వ్రతాలు ఆచ రించారు. పురోహితులు అక్కాజోష్యుల శ్రీహ రిశర్మ మహిళలతో పూజలు చేయించారు.

తప్పిన ప్రమాదం



లారీపై పడిన మర్రి చెట్టుకొమ్మ

జామి: మండలంలోని అలమండ సంతవద్ద శని వారం పెనుప్రమాదం తప్పింది. ఓ లారీ వెనుక తొట్టెను(లిఫ్ట్) కిందకు దింపకుండా వెళుతుం డగా తొట్టెకు మర్రిచెట్టు కొమ్మ తగిలి విరిగిపో యింది. చెట్టు కొమ్మ లారీపై, పక్కనే ఉన్న విద్యుత్ తీగలపై పడడంతో విద్యుత్ తీగలు తెగిపోయాయి. దీంతో ట్రాఫిక్ నిలిచిపోయిం ది. ఈఘటనలో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదు.విద్యుత్‌శాఖ సిబ్బంది వెంటనే స్పం దించి విద్యుత్ తీగలను సరిచేశారు.

'గడప గడప' నిధులతో సీసీ రోడ్డు



సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు అప్పలరాజు

గుర్ల: మండలంలోని చుక్కపేట గ్రామంలో 'గడప గడపకు మన ప్రభుత్వం' నిధులు రూ.5 లక్షలతో సీసీ రోడ్డు నిర్మిస్తున్నామని ఎంపీటీసీ అట్టాడ సం ధ్యారాణి శనివారం తెలిపారు. గ్రామంలో ప్రధాన రహదారి అధ్వానంగా ఉండడంతో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో ఇంటింటికీ వచ్చిన జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావుకు స్థానికులు సమ స్యను వివరించారు. దీంతో సచివాలయానికి మం జూరైన రూ.20 లక్షల 'గడప గడపకు మన ప్రభు త్వం' నిధుల నుంచి రూ.5 లక్షలు సీసీ రోడ్డు నిర్మా ణానికి మంజూరు చేశారు. పనులను వైఎస్సార్‌సీపీ నాయకులు అట్టాడ అప్పలరాజు, సచివాలయ సిబ్బంది పరిశీలించారు.

సంక్షిప్తంగా...

ముగిసిన శిక్షణ

లక్కవరపుకోట: స్థానిక వెలుగు కార్యాలయంలో గ్రామైఖ్య సంఘాల ప్రతినిధులకు గత రెండు రోజు లుగా నిర్వహించిన శిక్షణ శనివారం ముగిసింది. వెలుగు ఏరియా కో- ఆర్డినేటర్ ఎస్.ఆదియ్య మాట్లాడుతూ డ్వాక్రా సంఘాల ఆర్థిక కార్యకలా పాలు, బ్యాంకు ఖాతాలు, రికార్డుల నిర్వహణ, మహిళలు రుణాలు పొందే విధానం తదితర అం శాల శిక్షణ ఇచ్చామని చెప్పారు. వెలుగు ఏపీఎం అప్పలనాయుడు, సీసీలు పాల్గొన్నారు.

నైతిక విలువలతో కూడిన విద్య అవసరం



విద్యార్థినులకు పుస్తకాలు అందజేస్తున్న ఆశయ సంస్థ అధ్యక్షుడు రమణ

గుర్ల: విద్యార్థులు నైతిక విలువలతో కూడిన విద్యను అభ్యసించాలని చీపురుపల్లికి చెందిన ఆశయ స్వ చ్ఛంద సంస్థ అధ్యక్షుడు రెడ్డి రమణ అన్నారు. మం డల కేంద్రంలోని కస్తుర్బా గాంధీ బాలికల విద్యాల య(కేజీబీవీ) విద్యార్థినులకు శనివారం మొబైల్ లైబ్రరీని అందుబాటులో ఉంచారు. విద్యార్థినులకు కథలు, మహనీయుల జీవితచరిత్ర, శాస్త్రసాంకేతిక అంశాలకు సంబంధించిన పుస్తకాలు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులం తా పాఠశాల స్థాయి నుంచే పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని ఆయన సూచించారు. కేజీబీవీ ఎస్‌ఓ జానకి పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం తీరుపై నిరసన

శృంగవరపుకోట: కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా, కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలను విడ నాడాలని, పెరుగుతున్న నిత్యావసరాల ధరలు, వం టగ్యాస్, పెట్రోల్ డీజిల్ ధరలు, విద్యుత్ చార్జీలు తగ్గించాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. సీపీఎం సమర భేరీలో భాగంగా కొత్తూరు, వెంకటర మణపేట సచివాలయాల వద్ద శనివారం నిరసన తెలిపారు. సీపీఎం మండల కమిటీ సభ్యుడు మద్దిల వెంకటరమణ మాట్లాడుతూ సోమనాధన్ కమిటీ సిఫార్సులు, విభజన చట్టం హామీలను అమలు చేయాలని, డిమాండ్ చేశారు.

జిన్నాంలో..

గజపతినగరం: కేంద్రప్రభుత్వ విధానాలను వ్యతిరే కిస్తూ సీపీఎం సమర భేరీ కార్యక్రమంలో భాగంగా జిన్నాం గ్రామ సచివాలయం వద్ద సీపీఎం నాయ కులు శనివారం నిరసన తెలిపారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు జి.శ్రీనివాస్ మాట్లాడుతూ ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ఆహామీని అమలు చేయకుండా యువతను మోసం చేశారని దుయ్య బట్టారు. అనంతరం వెల్ఫేర్ అసిస్టెంట్‌కు వినతి పత్రం అందజేశారు.

తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో సాగు



డ్రిప్ ఇరిగేషన్ యూనిట్‌ను పరిశీలిస్తున్న పీడీ లక్ష్మీనారాయణ

వేపాడ: బిందు, తుంపర సేద్యం పరికరాల ద్వారా తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో పంటలను సాగు చేయవ యచ్చని ఏపీ ఎంఐపీ(మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్) డైరెక్టర్ పి.ఎస్.వి.లక్ష్మీనారాయణ అన్నారు. మండలంలోని వావిల పాడు గ్రామంలో రైతు శింగంపల్లి విజయప్రతాప్ వ్యవసాయ క్షేత్రంలో రాయి తీపై ఏర్పాటు చేసిన బిందు సేద్యం పరికరాలను శనివారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయితీపై బిందు, తుంపర సేద్యం పరి కరాల కోసం వ్యవసాయ బోర్లు ఉన్న రైతులు తమ పరిధిలోని రైతు భరోసా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మండలంలో గతేడాది 21 యూనిట్లు మంజూరు చేశామని చెప్పారు.